# ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో జగన్, వైసీపీనేతల భూ కబ్జా కుట్రలకు పాతరేసిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం రద్దుతో జగన్..వైసీపీనేతల భూ కబ్జా కుట్రలు, ఆలోచనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదిలోనే పాతరేసిందని, ప్రజల భూముల్ని కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం రాత్రి ఆయన యడ్లపాడు మండలం సొలసలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం - రైతన్న సేవలో మనమంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ ప్రచార కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సాగువిధానాలను వారికి వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ప్రత్తిపాటి మాట్లాడారు. ప్రజలకు ఏది కావాలో తెలుసుకొని మరీ పనిచేయడంలో చంద్రబాబు ఎంతో ముందుచూపుతో పనిచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సాంప్రదాయ పంటల సాగుకు స్వస్తిచెప్పి, కొత్త వాటిపై రైతులు దృష్టిసారించాల్సిన సమయం వచ్చిందని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల సాగు రాయితీలు, ప్రోత్సాహకాల్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.



కూటమిప్రభుత్వ పాలన నిత్య పండుగను తలపిస్తోందని, ప్రజల జీవన విధానంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. పత్తి, మిర్చి, పొగాకు వంటి పంటల సాగుకు అలవాటుపడిన రైతులు..ఇతర పంటల సాగుపై అవగాహన పెంచుకునేలా వ్యవసాయ అధికారులు, సిబ్బంది నిత్యం పనిచేయాలన్నారు. వ్యవసాయంతో పాటు.. గేదెలు, మేకల, గొర్రెలు, కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందవచ్చని, వాటి పెంపకానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆర్థికసాయం అందిస్తున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు మద్దూరి శ్రీనివాస రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పిచ్చి రెడ్డి, అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ నిర్ణయం చారిత్రాత్మకం : ఎమ్మెల్యే భాష్యం

**పెదకూరపాడు, మార్చి 19 ప్రభాతవార్త:** యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకున్న జాబ్ క్యాలెండర్ నిర్ణయం చారిత్రాత్మకమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇప్పటికే కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను అందించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. అదేవిధంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించేలా ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ లో భాగంగా విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే పెద్దఎత్తున టీచర్ పోస్టులను భర్తీ చేయగా, మరోసారి డీఎస్సీతో పాటు జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. విశ్వవిద్యాల యాల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం ద్వారా ఉన్నత విద్యను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. ఇంకా పరిపాలనా విభాగంలో గ్రూప్1, గ్రూప్2 పోస్టులకు దాదాపు 600 ఖాళీలు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. జాబ్ క్యాలెండర్ ప్రత్యేకతగా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందని, నోటిఫికేషన్ విడుదల నుండి నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశకు స్పష్టమైన గడువులు నిర్ణయించడం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాష్ట్ర యువత అందరూ ఈ జాబ్ క్యాలెండర్‌ను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు.



# అసిస్ట్ డైరెక్టర్ రంగారావుకు కళారత్న పురస్కారం : సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు ప్రదానం

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట గడ్డపై మరో కీర్తి కిరీటం చేరింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అసిస్ట్



డైరెక్టర్ జాష్టి రంగారావును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కళారత్న (హంస) పురస్కారంతో గౌరవించింది. ఉగాది పురస్కారాల్లో భాగంగా సాంఘిక సేవా విభాగంలో ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రంగారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

అర్ధ శతాబ్దపు సేవ ప్రస్థానం గత 50 ఏళ్లుగా అసిస్ట్ సంస్థ ద్వారా రంగారావు గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా అలుపెరగని కృషి చేస్తున్నారు. కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలతో పాటు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా పరిధిలోని 351 గ్రామాలలో తన సేవా ముద్ర వేశారు.

**విస్తృత సేవా కార్యక్రమాలు:**

**నీటి వనరులు:** గ్రామాల్లో సాగు మరియు తాగునీటి సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున చర్యలు.

**మహిళా సాధికారత:** పేదరిక నిర్మూలనలో భాగంగా ఒంటరి మహిళలకు ఆర్థిక చేయూత.

**సామాజిక భద్రత:** వృద్ధులకు అండగా నిలవడంతో పాటు, యువతకు స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాల కల్పన.

**రోటరీ సేవలు:** 2004-05 కాలంలో రోటరీ జిల్లా 3150 గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించి, తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలకు నేతృత్వం వహించారు.

జాష్టి రంగారావుకు ఈ పురస్కారం లభించడం పట్ల పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతర సేవకు దక్కిన సరైన గుర్తింపు ఇదని కొనియాడారు.

# యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన కూటమి ప్రభుత్వం

## -రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్

**సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, ప్రస్తుత మంత్రి లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ



యువతీ,యువకులకు మాట ఇచ్చారో 20 లక్షల ఉద్యోగ కల్పన చేస్తామని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అ దిశగానే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 20 నెలల కూటమి పరిపాలనలో 6,28,347 ఉద్యోగాలు యువతకి అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు రాష్ట్రానికి 23 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ లో ముఖ్యంగా విద్యా, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులు భర్తీ చేయడం తో పాటు నేడు మరో సారి డిఎస్సీని జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3000 ఖాళీలను ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. .ఉన్నత విద్యను బలోపేతం చేసే దానికి వివిధ యూనివర్సిటీ ల్లో ఉన్న అధ్యాపక 1500 పోస్టులు భర్తీ చేస్తుందన్నారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల కోసం 600 పోస్టులతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం 1000 కానిస్టేబుల్ పోస్టులు 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాలుగా అండగా నిలిస్తే, గతంలో సిఎంగా జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను లేకుండా చేసి యువత బవిష్యత్ ప్రశ్నార్థకం చేశారని దుయ్యబట్టారు.

# పేదలకు ఉచితంగా భోజనం వితరణ చేసిన 'దివ్వెల' యువతకు స్ఫూర్తిదాయకం

## -పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్

**సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా దాతల సహకారంతో నిరుపేదలకు ఉచితంగా భోజనం నిరంతరం అందిస్తున్న దివ్వెల శ్రీనివాసరావు యువతకు



స్ఫూర్తి అని సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్ పేర్కొన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 783 రోజుగా సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్ మేనత్త కొత్త మీనాక్షమ్మ పుణ్య తిది సందర్భంగా ఆమె ఆత్మకు సద్గతులు కలగాలని కోరుతూ వారి ఆర్థిక సహాయంతో 121మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి కార్యక్రమ దాతకు వీరి కుటుంబ సభ్యులకు , కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, ఆయన కుమారుడు, షేక్ బుడేకు, గ్యాస్ కొరత ఉన్నా కట్టెల పొయ్యి మీద అదే ధరకు రుచి, శుచి కరమైన భోజనం అందించిన క్యాటరింగ్ ఓగిబోయిన కొండలుకు హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

# విద్యార్థినికి లాప్ టాప్ అందించిన యాస్మిన్

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రతిభ కలిగిన పేద విద్యార్థినికి లాప్ టాప్ ను ప్రముఖ వ్యాపారస్థులు లక్కీ రోడ్ లైన్స్ అధినేత యూసుఫ్ అలీ, కరీమాల కుమార్తె ఒయాసిస్ సంస్థ సభ్యురాలు యాస్మిన్ బుధవారం అందజేశారు.



చిలకలూరి పేట పట్టణానికి చెందిన తోట గాయిత్రి ఆర్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతుంది. ప్రతిభ కలిగిన విద్యార్థినికి పేదరికంతో తన ఉన్నత చదువుకు ఇబ్బంది కలగకుండా ఉపయోగపడే లాప్ టాప్ ను అందించటం జరిగిందని ఒయాసిస్ సంస్థ అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కరణం విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా తోట గాయిత్రికి సహాయసహకారాలు అందించిన యూసుఫ్ అలీ కుటుంబసభ్యులను ఒయాసిస్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శైలజ, సంధ్య, కరణం సాయి తన్మయి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజలకోసం పోరాడే పార్టీ తెదేపా : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** పట్టణం నుంచి గెలుపొందిన టీడీపీ కౌన్సిలర్లు అందరూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని, ప్రజా భిమానం ఆదరణ పొందిన నాయకులను వారు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణం నుంచి తెలుగుదేశం కౌన్సిలర్లుగా గెలుపొంది, ప్రస్తుతం పదవీకాలం పూర్తయిన వారికి ఉగాది పండుగను పురస్కరించుకొని టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పదవులకు అతీతంగా స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకై సమిష్టిగా పనిచేయండి.. పురపాలికల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చినప్పటికీ, కౌన్సిలర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో మునుపటిలానే సమర్థంగా పనిచేయాలని, 5, 6 నెలల్లో రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే పార్టీ గెలుపుకోసం సమిష్టిగా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. టీడీపీ తరుపున గెలిచి, గత ప్రభుత్వంలో నాటి పాలకుల అరాచకాలపై కౌన్సిలర్లు అందరూ ధైర్యంగా పోరాడారని ప్రత్తిపాటి కొనియాడారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు, వేధింపులు.. కక్షసాధింపులు సహజమని, అన్నిటినీ తట్టుకొని మనల్ని ఆదరించిన పార్టీ, ప్రజలకోసం పనిచేయడమే నిజమైన నాయకత్వమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

కష్టకాలంలో పార్టీని, ప్రజల్ని విడవకుండా నిలిచేవారే ఎప్పటికైనా రాజకీయాల్లో మనుగడ సాధించగలరని చెప్పారు. తాను అధికారంలో కంటే ప్రతిపక్షంలోనే ఎక్కువ సమయం ప్రజలకోసం నిలిచానని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పటిష్టత కోసం విరామం లేకుండా శ్రమించానని ప్రత్తిపాటి



తెలిపారు. ప్రస్తుత కౌన్సిలర్ అభ్యర్థులే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని, ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. పార్టీల గుర్తులతో, పార్టీలతో సంబంధం లేకుండా జరిగే ప్రతి ఎన్నికలో టీడీపీ విజయమే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుజుమార్గం చూపే గ్రంథం అవతరించిన నెల రంజాన్

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** రుజుమార్గం చూపే గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని, మైస్ కంప్యూటర్స్



అధినేత షేక్. ఆదం షఫీ అన్నారు. గురువారం స్థానిక రహమత్ నగర్లో ఒక ప్రైవేటు కార్యక్రమంలో 45 మంది ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ప్రత్యేకతకు కారణం ఖురాన్ అవతరించిందని, అలాగే విశ్వ నాగరికతకు విశిష్ట సేవలు అందించింది ఇస్లాం అని, ఇస్లాం మత పవిత్ర సాంప్రదాయాలకు ప్రతీకక జరుపుకునే మహత్తరమైన పండుగ రంజాన్ అని అన్నారు. తన వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించానని అన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో తెదేపాలో చేరిన 40 వైకాపా కుటుంబాలు

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** ఉప్పరపాలెం గ్రామానికి చెందిన 40 వైసీపీ కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి అదే పార్టీని నమ్ముకొని ప్రతి ఎన్నికలో గెలుపుకోసం



కష్టపడి పనిచేశామని, తమ ప్రభుత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనుకున్న తమ ఆలోచనలు కార్యరూపం దాల్చ నందునే వైసీపీని వీడి, టీడీపీలో చేరామని ఉప్పరపాలెం గ్రామ మాజీ వైసీపీ కార్యకర్తలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని, కూటమిప్రభుత్వంలో గ్రామస్తులు అందరూ పార్టీలు, వర్గాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఈ సంద్భంగా ప్రత్తిపాటి సూచించారని తాజాగా టీడీపీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కళ్యాణ చక్రవర్తి, వీర్ల అంకమ్మ, దేరంగుల శంకర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవఉషస్సులు, షడ్రుచుల కలబోతే ఉగాది

## -ఈ సంవత్సరాది రాష్ట్ర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: నవ ఉషస్సులు, షడ్రచుల సమ్మేళనాల కలబోత అయిన ఈ తెలుగు కొత్త సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ముఖ్యంగా రైతులకు ఈ ఏడాది పంటలు సమృద్ధిగా



పండి కలిసి రావాలని, మహిళలు.యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన తన నివాసంలో సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తోట బ్రహ్మస్వాములు ఆధ్వర్యంలో పండితులతో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణాన్ని ఆలకించి, తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. పట్టణంలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రత్తిపాటి దంపతులు, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణంలో పాల్గొని అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: సీపీఐ ఏరియా కార్యదర్శి

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఇబ్బందికరంగా మారిన వంట గ్యాస్ సమస్యలను అధిగమించేలా వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంట గ్యాస్ సకాలంలో దొరకక మాచర్లతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలపారు. మాచర్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను పట్టణంలోని ఫాతిమా గ్యాస్ డీలర్‌తోపాటు మరికొంతమంది హోటళ్లకు గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సకాంలో వంటగ్యాస్‌ను అందించాల్సిన డీలర్లు, వచ్చిన సిలిండర్లను బ్లాక్ చేయడం



బాధాకరమన్నారు. సిలిండర్లను అధిక రేట్లకు బ్లాక్‌లో కొనుగోలు చేస్తున్నామంటూ హోటల్ యజమానులు తినుబండారాలను అమాంతంగా ధరలు పెంచుతున్నారన్నారు. నియంత్రించాల్సిన అధికారులు దృష్టి సారించకపోవడంతో గ్యాస్ డీలర్లు, హోటల్ యజమానుల ఇష్టారాజ్యమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ బుకింగ్‌కు 45 రోజులు గడువును తగ్గించి 30 రోజులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయాలు జరుపుతున్న ఫాతిమా గ్యాస్ డీలర్‌పై చర్యలు

# సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

**కారంపూడి, మార్చి 19 ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కారంపూడి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడి సాయి సత్యసాయి మందిరంలో స్వామివారికి నగర సంకీర్తన, అభిషేక పూజలు చేశారు. స్వామి విగ్రహం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# నగరంలో కురిసిన వర్షం దాటికి ముంపుకు గురైన 3వంతెనల ప్రాంతం

5వపేజీ తరువాయి

గురైన ప్రభావానికి మెకానిక్ షెడ్ కు మరమ్మతుల నిమిత్తం తీసుకొని రావలసిన పరిస్థితి ఏర్పడింది. వర్షం పడినప్పుడల్లా తమకు ఈ నరకం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అర్థగంట పాటు కురిసిన వర్షం ప్రభావానికి అటుగా ప్రయాణించాలంటే కనీసం మూడు గంటల పాటు ఆగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**అనుకున్నదొక్కటి... అయినది మరొకటి ఇలా మూడు వంతుల ఏరియా...?**

రైల్వే శాఖ అధికారులు ఏదో తమ పాటికి తాము మూడు వంతులకు అదనంగా మరో రైల్వే ట్రాక్ నిమిత్తం నిమిత్తం మరో కానును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించారు. దీనిని అవకాశం గా తీసుకున్న గుంటూరు నగర మేయర్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు, అప్పటి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, పలువురు టిడిపి నేతలు ఈ క్రెడిట్ మనం కొట్టేద్దామని ఉద్దేశంతో ఈ మాటలకు ఆఖరికి కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ దొంక రోడ్డు 3 వంతెనల ప్రాంతంలో వర్షం పడినప్పుడు వర్షపు నీటితో ముంపుకు గురవుతుందని, చుక్క నీరు లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలికారు. అయితే గతం కంటే ఈ మధ్యకాలంలో చిన్నపాటి వర్షానికి కూడా ముంపుకు గురైన మురుగునీరులో ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురించిందని అనేకమంది ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య వరుసగా గతంలో కంటే ఎక్కువగా ముంపుకు గురి కావటం, గంటల తరబడి మురుగునీరు నిల్వ ఉండటం జరుగుతూనే ఉంది. ఇప్పుడు వారంతా ఏదో క్రెడిట్ కొట్టేద్దామని మనం చెప్పిన మాటలకు, ఇక్కడ జరిగే పనులకు పొంతన లేకుండా పోయిందని తలలు పట్టుకుంటున్నారు. అనుకున్నదొక్కటయితే.... అయినది మరొకటిలా 3 వంతెనల ఏరియా ప్రాంతం తయారయిందని వర్షం పడినప్పుడల్లా కార్పొరేషన్ అధికారులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క 3 వంతెనల ప్రాంతంలో ఒక పని చేసేందుకు ముందుకొచ్చిన కార్పొరేషన్ అధికారులు అక్కడ వర్షపు నీరు ముంపుకు గురి కావటం చూసి అదనంగా మరో ఏడు పనులు చేపట్టి కార్పొరేషన్ డబ్బుంతా వృధా చేసిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు విమర్శలకు గుప్పిస్తున్నారు

**గుంటూరు తూర్పు పశ్చిమ ఇరువైపులకు రాకపోకలు సాగించేందుకు ఆ రెండు మార్గాలే..!**

గుంటూరు నగరంలోని తూర్పు నుంచి పశ్చిమ వైపుకు, పశ్చిమ నియోజకవర్గం నుంచి తూర్పు వైపుకు ప్రజలు రాకపోకలు నిర్వహించాలంటే కీలకమైన ప్రధాన మార్గాలు నాలుగు ఉన్నాయి. గుంటూరు నగరంలో దొంక రోడ్డు 3 వంతెనల ప్రాంతం ఒకటి కాగ, శంకర్ విలాస్ ఆర్‌ఓబి, కంకరగుంట ఆర్‌ఓబి, ఆర్ యు బి, రెడ్డిపాలెం మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. వీటిలో శంకర్ విలాస్ ఆర్వోబి నూతనంగా నిర్మించేందుకు పాత బ్రిడ్జిని తొలగించారు. ఇక మాత్మ గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మార్గం ద్వారా పోవాలంటే నగరవాసులకు కష్ట సాధ్యమే. ఇక మూడు వంతెనలు, కంకరగుంట బ్రిడ్జి వైపు రాకపోకలు సాగించాలంటే ట్రాఫిక్ సమస్య అధికం కావటం కాకుండా, వర్షం పడినప్పుడల్లా ముంపుకు గురై గంటలపాటు నిరీక్షి ంచాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముంపుకు గురైన వర్షపు నీటిలో ప్రయాణిస్తే వాహనాలు పాడై తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని, వర్షపు నీరు తగ్గాక వెళ్లాలంటే గంటలపాటు నిరీక్షించాల్సిన పని ఏర్పడుతుందని ప్రజలు ఆక్రయిస్తున్నారు. గుంటూరు నగరం చెత్త నగరంగా తయారైందని, ముంపుకు గురైన ప్రాంతాలు గతంలో ఉండేవని, వాటినే లోతట్టు ప్రాంతాలని చెప్పేవారన్నారు. అయితే ప్రస్తుతం గుంటూరు నగరం అంతా ముంపుకు గురై మురుగు నీరుతో దర్శనమిస్తుందన్నారు. వరద నీటిలో చెత్తాచెదారం కొట్టుకొని రావటం, వర్షపు నీరంతా మురుగు నీరుగా మారిపోవడం, దుర్వాసన వెదజల్లటం వంటి వాటితో చెత్త గుంటూరు గా మారిపోయిందని గుంటూరు నగరవాసులు వెల్లడిస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం పాలకులు ఏ విధంగా చేస్తారో.. లేదంటే తమ పదవీకాలం మాటలతో కాలం గడిపి చేతులెత్తేస్తారనే సందేహాన్ని నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన వైకాపా నేత సుధీర్ భార్గవ్ రెడ్డి

**రాజుపాలెం,మార్చి 19, ప్రభాతవార్త:** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో షేక్ అక్బర్ స్మారకార్థం కుమారులు కమల్ బాషా చలివేంద్రం ఏర్పాటు చేయగా, సత్తనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలం రాబోతున్న సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అక్బర్ కుమారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎస్ కే బుడే, సుభాని, బక్కలి సైదా, డి కోటేశ్వరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గురజాల మండలంలో చలివేంద్రాలు ప్రారంభం

**గురజాల, మార్చి 19 ప్రభాతవార్త :** రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని గురజాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన గురజాల మండలంలో 14



చలివేంద్రాలను ఉగాది పర్వదినమైన గురువారం ప్రారంభించారు. పట్టణంలోని బ్రహ్మనాయుడు కూడలి, గాంధీ బొమ్మ సెంటర్, మాడుగుల రోడ్డు, కారంపూడి రోడ్డు, హైస్కూల్ సెంటర్‌లలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని ఐదు గ్రామాల్లో కూడా చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి చైర్మన్ బడేజాని, నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీను, నవులూరి శ్రీరామ్మూర్తి, శరమాల హనుమంతురావు, అడపా శ్రీనివాసరావు, చీతిరాల సుబ్బారావు, పెరుమాళ్ల ప్రభాకరరావు, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పరాభవ నామ సంవత్సరం సమృద్ధిగా పంటలు

**పిడుగురాళ్ల, మార్చి 19 ప్రభాతవార్త :** పరాభవ నామ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయని బ్రహ్మశ్రీ కొమ్మూరి విశ్వరూపాచార్యులు అన్నారు. గురువారం ఉగాది పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆయన పంచాంగ శ్రవణం చేశారు. భగవంతుడు పాలకులకు అనుగ్రహకారియై ఉంటారన్నారు. పాలకులు చక్కని ఆలోచనలతో ప్రజా సంక్షేమానికి పాటుపడతారన్నారు. ప్రజలు నిర్మలమైన మనస్సుతో మంచి బుద్ధితో ఉంటారన్నారు. విమాన, రైలు, బస్సు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు గుండా నారాయణరావు, నెమలికొండ శ్రీనివాసరావు, వడ్ల రమేష్, ఆంజనేయచారి, మల్లేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.



# యుద్ధోన్మాదంపై నిర్వహించిన కవితాగోష్టిలో గళమెత్తిన కవులు

గుంటూరు కల్చరల్,మార్చి 19,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఉగాది పండుగను పురస్కరించుకొని యుద్ధోన్మాదంపై నిర్వహించిన కవితాగోష్టిలో పలువురు కవులు తమ గళాన్ని విప్పి యుద్దాన్ని నిరసిస్తూ కవితలను వినిపించారు. ఈ కవితాగోష్టిని ఇస్కస్, శాంతిస్నేహసంఘాల మాజీ అధ్యక్షుడు, విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు ప్రారంభించారు. యుద్దానికి పరాభవం కావాలి, విశ్వశాంతి తోనే మనశ్శాంతి, ట్రంప్ నీకిది తగదు, పచ్చోడి చేతిలో రాయి అంటూ అనేక కవితల్ని పాల్గొన్నవారు ఆలాపించారు. కవితాగోష్టిలో పింగళి భాగ్యలక్ష్మీ, యక్కంటి పద్మావతి, ఎల్.మాధవి, గోలి హనుమత్‌శాస్త్రి, జమదగ్ని, జి.విజయలక్ష్మీ, రాజేశ్వరీ, పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు. 94సంవత్సరాల గూడవల్లి నాగేశ్వరరావు మహాప్రస్థానంలోని రెండు గేయాలను అద్భుతంగా అలవోకగా ఆలాపించి అబ్బురపరిచారు.

# పల్నాడు జిల్లా వార్త

## చందన అలంకరణలో కళ్యాణ వెంకటేశ్వరస్వామి దర్శనం



**సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలో వడ్డవల్లి కూరగాయలు మార్కెట్ వద్ద ఉన్న శ్రీ రామాలయం, వేంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో గురువారం తెలుగు నూతన సంవత్సరం పరాభవ ఉగాది నామ సంవత్సర సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి చందనత్సవం గంధం అలంకరణ చేశారు.స్వామివారిని గంధం అలంకరణతో చూసేందుకు ఉగాది పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.. శ్రీరామచంద్రమూర్తిని కూడా ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారికి ప్రత్యేకాలంకరణ



**సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా అమ్మవారికి జరిపిన విశేష అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.స్థానిక పెద్దలు, ఆర్యవైశ్య ప్రముఖులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట మార్చి 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. స్థానిక రామిరెడ్డి పేట లోని అమెరికా బజార్లో గురువారం వైఎస్ఆర్సిపి నాయకులు ఖాజావలి మాస్టార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా ఉచిత నిత్యావసర వస్తువుల పంపిణీకి డాక్టర్ గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్



తోఫా అందించడం ఖాజావలి మాస్టారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముస్లిం సోదరులకు అతిపెద్ద పండుగ రంజాన్ రోజున ఏ పేద కుటుంబం ఆకలితో ఉండకూడదని ఈ కార్యక్రమా న్ని ఎన్నో ఏళ్లుగా నిర్వహించటం సంతోషమన్నారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశంలో ఉండటంతో ఏ పండుగ జరుపుకోలేని పరిస్థితి పేద కుటుంబాలకు ఉందన్నారు. పెద్ద మనసుతో పండుగ అందరూ జరుపుకోవాలని ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు ఖాజావలి మాస్టారు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ వారు చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు పేద ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిసిన తెదేపా నాయకులు

**నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును గురువారం నియోజకవర్గ



టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాయల శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని మిఠాయిలను అందజేశారు. పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారికి నూతన సంవత్సరం ఉగాదితో ప్రారంభం కావడం తో పాటు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. నరసరావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో కొత్త సంవత్సరం మరింత మేలు నియోజకవర్గ ప్రజలకు జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు పెద్ద ఎత్తున అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తనకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయల శ్రీనివాసరావు నాయకులు రంగశెట్టి రామకృష్ణ,పొత్తూరి ప్రసాద్ కు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభినందనలు తెలిపారు

## మాకంటూ ఒకరోజు వస్తుంది : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** మాకంటూ ఒకరోజు వస్తుంది: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అక్రమ కేసులు బనాయించిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని ఆయన హెచ్చరించారు. గుండ్లపాడు జంట హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరై ఇంటికి చేరుకున్న పిన్నెల్లి మీడియా సమావేశంలో మాట్లాడారు. గుండ్లపాడు టీడీపీ నేతల జంట హత్యల కేసుతో మాకు ఎలాంటి సబంధం లేదు. ఉద్దేశపూర్వకంగా మమ్మల్ని టార్గెట్ చేసి జైలుకు పంపారు. మాకంటూ ఒకరోజు వస్తుంది. ఆ రోజు కుట్రలో ఉన్న వారిని వదిలిపెట్టమని పేర్కొన్నారు.



## యువతకు జాబ్ క్యాలెండర్ హామీ నెరవేర్చాం : ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వ జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా ఉన్నత విద్య విభాగంలో 1500 పోస్టులు,గ్రూప్ 1,గ్రూప్2,హోమ్ శాఖ,పాఠశాల,ఇంటర్ విద్య శాఖల ద్వారా మొత్తం 10,060 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు నారా లోకేష్ చెప్పిన విధంగా ఇప్పటికే 6,25,300 ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. అదే విధంగా మెగా డీఎస్సీ ద్వారా 16,500 పోస్టులను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి దావోస్‌లో జరిగిన పెట్టుబడుల సదస్సులో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని,రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ సమిష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. జాబ్ క్యాలెండర్‌ను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం,రంజాన్ పండుగల శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేశారు.

**బొల్లా అసత్య ప్రచారాలు మానాలి :** ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచక సృష్టించిన బొల్లా బ్రహ్మనాయుడుకు నియోజకవర్గ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని అయినా పద్ధతి మార్చుకోని బొల్లా అసత్య ప్రచారాలు చేస్తున్నారని జీ.వీ మండిపడ్డారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా వైకాపా





విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ హయాంలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో 50 వేల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పల్నాడు జిల్లాకు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య,టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరావు,పీవీ సురేష్,వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటాం -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త :** స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "పల్నాడు యూనియన్ ఆటో స్టాండ్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు.ఆటో స్టాండ్ ను రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సమాజంలో సామాన్యుల రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడే శ్రమజీవు లైన ఆటో కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి నరసరావుపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. యూనియన్ సభ్యులందరూ ఐక్యమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ పరంగా కార్మికులకు అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని ఈ సందర్భంగా చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు యూనియన్ ఆటో స్టాండ్ నాయకులు, సభ్యులు, స్థానిక కూటమి నాయకులు వాసిరెడ్డి రవి,అల్లంశెట్టి మోహన్ రావు,మరియు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబును ఘనంగా సత్కరించారు.

## పనితీరులో నిర్లక్ష్యాన్ని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే దురాలోచనల్ని సహించను : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** వేసవిలో ఎక్కడా తాగునీటి, విద్యుత్ సమస్యలు తలెత్తడానికి వీల్లేదని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే బాధ్యులైన ప్రభుత్వ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మాజీమంత్రి,



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలపై చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, మాజీ కౌన్సిలర్లతో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ప్రత్తిపాటి సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే దురాలోచనను ఉపేక్షించను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకుంటారని ఒకటిరెండు సార్లు చెప్పి చూశామని, వారి పనితీరులో మార్పురాలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా తమకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావచ్చనే దురాలోచన చేసేవారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి హెచ్చరించారు. వేసవిలో ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణలో యంత్రాంగం ఉత్తమ పనితీరు కనబరచాలని, సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, క్షేత్రస్థాయి పరిశీలనతో సమస్య మూలాల్ని ముందే పసిగట్టి చక్కదిద్దాలని ప్రత్తిపాటి అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉత్పన్నమైతే స్థానిక లైన్ మెన్లే బాధ్యులవుతారని, కిందిస్థాయి సిబ్బందితో పనిచేయించడం చేతకాకుంటే ఉద్యోగాలు వదిలేయవచ్చని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అభిప్రాయబేధాలు వీడి, ఐక్యంగా పనిచేయాలని, ఇందులో ఎవరు హద్దులు మీరినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాతో పాటు, పారిశుధ్య నిర్వహణపైనా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

ప్రజల మెప్పుతోనే నిజమైన ఉద్యోగ సంతృప్తి.. ఉద్యోగ భద్రత మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేయాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం. విద్యుత్ సరఫరాల్లో ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా సహించేది లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజలు మెచ్చుకున్నప్పుడే ఏ ఉద్యోగికైనా నిజమైన ఉద్యోగ సంతృప్తి, భద్రత లభిస్తుందన్నారు.

సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నేతలు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, ఎమ్మార్వో హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం అవినీతిపై విచారణ జరపాలి

**నకరికల్లు, మార్చి 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం అవినీతిపై విచారణ జరపాలని ఎంహెచ్పిఎస్ నాయకులు మస్తాన్ వలి బుధవారం విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ డిఎఫ్ఓ కార్యాలయంలో ఎన్ఓసి కావాలన్నా భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్, ఫైర్ మాన్లు ఎన్ఓసీలకు సంబంధించి లంచాలు డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. కార్యాలయంలో జరుగుతున్న అవినీతికి సంబంధించి ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ చేయాలని ఎం హెచ్ పి ఎస్ నాయకులు మస్తాన్వలి తదితరులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## నాడు రంగులు, హంగులు.. నేడు 'కూటమి'పాలనలో ఉన్నత బోధన,ఉత్తమ సౌకర్యాలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో నాడు.. రాష్ట్ర విద్యారంగం రంగులు.. అర్భాటపు హంగులకు పరిమితమై, దేశ



విద్యావ్యవస్థకే మాయని మచ్చగా నిలిచిందని, నేడు కూటమి పాలనలో మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఉన్నత భోధన.. ఉత్తమ సౌకర్యాలు.. మెరుగైన ఫలితాలతో దేశానికే ప్రామాణికంగా నిలుస్తోందనిఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కోమటినేని వారి పాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, స్వయంగా విద్యార్థులకు వడ్డించిన ప్రత్తిపాటి.. భోజనం ఎలా ఉందని, ఏ రోజు ఎలాంటి పదార్థాలు వడ్డిస్తున్నారని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ పనితీరు నచ్చిందా అని విద్యార్థుల్ని ప్రశ్నించగా.. వారంతా ముక్తకంఠంతో చాలా బాగుందని ప్రత్తిపాటికి చెప్పడం గమనార్హం. లోకేశ్ రాష్ట్ర విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు... ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ప్రతి విద్యార్థి, క్రమం తప్పకుండా ఇంట్లో మాదిరే భోజనం చేయడానికి ఆసక్తి చూపాలని భోజన నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు.. విద్యార్థుల బాగోగుల్ని కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ తన బాధ్యతగా తీసుకొని కసి, పట్టుదలతో పనిచేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ఆయన చేపట్టిన శాఖలన్నీ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, రాష్ట్ర విద్యాశాఖ కూడా దేశానికే ప్రామాణికంగా నిలవనుందనిప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో నిరుద్యోగులకు సీఎం చంద్రబాబు ఉగాది బహుమతి ఇచ్చారు

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త :** తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి బహుమతి ప్రకటించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగువారి నూతన ఏడాది ఉగాది శుభాకాంక్షలు పల్నాడు జిల్లా ప్రజలకు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వారి కలలను నిజం చేస్తూ పదివేలకు పైగా ప్రభుత్వ పోస్టులకు నోటిఫికేషన్ల విడుదల తేదీలను ప్రకటించడం జరిగిందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిలువున మోసం చేసింది అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులతో సహా వేలాదిమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉద్యోగాలు ఇవ్వకుండా నిలువునా మోసం చేశారని గుర్తు చేశారు. వారి ప్రభుత్వ హయాంలో యువత ఉపాధి లేక వలసలు పోయారన్నారు. సీఎం చంద్రబాబు ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతోపాటు మరో వైపు పరిశ్రమల స్థాపనతో, యువ పారిశ్రామికవేత్తను ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా మే నెలలో ఉన్నత విద్యకు సంబంధించి 1500, ఆగస్టులో గ్రూప్ 1 హోంశాఖ ఇతర శాఖలకు సంబంధించి మూడు వేలకు పైగా ప్రకటించనున్నారని



అన్నారు.సెప్టెంబర్ లో గ్రూప్ 2 ఇంజనీరింగ్,ఇతర శాఖలకు సంబంధించి రెండు వేల కు పైగా ఉద్యోగాలు అక్టోబర్లో పాఠశాల ఇంటర్ విద్యకు సంబంధించి 3000 ఉద్యోగాలను ప్రకటిస్తారని తెలిపారు.మొత్తం మీద పది వేలకు పైగా ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు రికార్డు స్థాయిలో కల్పించడం చంద్రబాబు కు నిరుద్యోగ యువతపై ఉన్న ప్రేమకు, బాధ్యతకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

**వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉగాది పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వినుకొండ ప్రాంత ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకటనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది పి.జె లూకా పాల్గొని ప్రసంగించారు. పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ కాసుల పార్వతి డాక్టర్ లక్ష్మి నరసింహారావు (వైద్యరంగం ),జాజుల మాల్యాద్రి (ఆధ్యాత్మిక సేవ),బొడ్డపాటి మల్లిఖార్జునరావు (విద్య రంగం ),నల్లా వెంకటేశ్వరరావు (కళా రంగం ),మేడిశెట్టి అంకారావు (ఆతిధ్య రంగం ),అమృతపూడి దివ్యశ్రీ (నృత్య కళాకారిణి )ఉన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి బాజీ,కోశాధికారి నవీన్ పొత్తూరి,రోటరీ జిల్లా ప్రముఖులు ఆలా శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు,చిరుమామిళ్ల కోటేశ్వరరావు,ముత్తినేని గిరిబాబు,రోటరీ డైరెక్టర్లు బెజవాడ వెంకట నాగేశ్వరరావు,కరిముల్లా,షేక్ మస్తాన్,గుమ్మా శ్రీకాంత్ రెడ్డి,బత్తుల శ్రీనివాసరావు,దావులూరి శ్రీనివాసరావు,నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ఉచితశిక్షణ

వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త: ప్రతిభావంతులైన పేద,వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను సివిల్స్ సర్వెంట్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెంకటపతి విద్యా దీవెన కార్యక్రమం ద్వారా డా.లక్ష్మయ్య ఐఏఎస్



అకాడమీ,సీవీఆర్ అకాడమీ,పార్డ్,ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణా కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం విజయవాడ నందు డాక్టర్ పారా లక్ష్మయ్యతో కలిసి విద్యార్థినుల ఎంపిక జాబితాను జీ.వీ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పారా లక్ష్మయ్య మాట్లాడుతూ డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ,సీవీఆర్ అకాడమీ,పార్డ్,ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలం మూడు సంవత్సరాల పాటు పూర్తి ఉచితంగా బోర్డింగ్,లాడ్జింగ్ (వసతి),కోచింగ్‌తో పాటు మెటీరియల్ కూడా అందించబడుతుందని పేర్కొన్నారు. మొత్తం సీట్లు 200 కాగా (100 మంది బాలురు,100 మంది బాలికలు) కేటాయించబడిందన్నారు. బాలికలకు విజయవాడ కేంద్రం,బాలురుకు వినుకొండ కేంద్రం నందు శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పురుష అభ్యర్థులు ఏప్రిల్ 3వ తేదీన పీపీఆర్ ఎడ్యుకేషన్ సిటీ వద్దగల డాక్టర్ పారా లక్ష్మయ్య విద్యాసంస్థ వద్ద పరీక్షకు హాజరవ్వాలన్నారు. పార్డ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులకు సివిల్స్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉచిత శిక్షణకు సంబంధించి పోస్టర్‌ను చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు చేతుల మీద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (పార్డ్) ప్రతినిధులు భాగవతుల రవికుమార్,చెన్ను రమేష్,ముసిరిక వెంకటరెడ్డి,నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంవత్సరాదిలో సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలి

**కారంపూడి, మార్చి 19 ప్రభాతవార్త:** శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక చెన్నకేశవ దేవాలయంలో పంచాంగ శ్రవణాన్ని అర్చకులు గురువారం తెలిపారు. ఈ ఏడాది పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, వర్షాలు సకాలంలో కురుస్తాయని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఉంటుందని వ్యాపారులు అభివృద్ధి చెందుతారని అర్చకులు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. పంచాంగ శ్రవణాన్ని గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పిడుగు తరుణ్ చెన్నకేశవ, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ బడిగొడుగుల లక్ష్మీనారాయణ, దేవస్థాన కమిటీ సభ్యులు బొమ్మిన శ్రీను, పలిశెట్టి కోటేశ్వరరావు, బొమ్మిన శేషగిరిరావు, నాగారపు రాముడు, జక్కా నరసింహారావు, సిరిగిరి మణికంఠ, కిల్లా మార్కొండయ్య, నూనె శ్రీనివాసరావు, శెట్టి నారాయణ, వెచ్చా వాసు, పలిశెట్టి కొండ, తోట అబ్బాయి, దేవాదాయ శాఖ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.



## శ్రీ అడివి పేరంటాలమ్మ తిరుణాళ్ళ ఉత్సవాల్లో పాల్గొన్న జీవీ,మక్కెన

**శావల్యాపురం,మార్చి19,ప్రభాతవార్త:** మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అడివి పేరంటాలమ్మ అమ్మవారి తిరుణాళ్ళ ఉత్సవాల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డంకులు తొలగిపోయి త్వరితగతిన పూర్తి కావాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## పెదకాకాని శివాలయములో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణము

గుంటూరు, మార్చి 19, ప్రభాతవార్త : పెదకాకాని శివాలయములో గురువారము పరాభవ నామ సంవత్సర తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని దేవాలయములో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారికి అర్చకస్వాములు ప్రత్యేక అభిషేకము, పూజలు,గోపూజలు నిర్వహించినారు. ఆలయ ప్రాంగణము అంతయూ ప్రత్యేక పూల అలంకరణ చేసినారు. భక్తులు శ్రీస్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. 10,116/లు నగదు, శ్రీస్వామి వారి శేష వస్త్రము, ఫలములు, శ్రీ స్వామి వారి చిత్రపటముతో ఘనముగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు సత్కరించినారు. ఉగాది పురస్కారములు అందుకున్న వారిలో వడ్లమూడి స్వారీ శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు జి. సాంబశివరావు గారు, పెదకాకాని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం





సాయంకాలము దేవాలయ ప్రాంగణములో ఆలయ స్థానాచార్యులు, వేదపండితులు వారిచే పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణము జరిగినది. శ్రీ నోరి నారాయణ మూర్తి పంచాగ శ్రావణము కార్యక్రమమునకు వ్యాఖ్యాతగా వ్యవహారించినారు. భక్తులకు పరాభవ నామ సంవత్సర రాశి ఫలితాలు, వర్షఫలము తదితర విషయములపై పంచాంగ శ్రవణము చేసినారు. పంచాంగ శ్రవణము అనంతరము భక్తులకు పరాభవ నామ సంవత్సర పంచాంగము, ప్రసాదము పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ లీలాకుమార్ మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ కోసూరి పూర్ణచంద్రరావు గార్లు తెలిపారు. శ్రీయుత కమీషనరు దేవదాయశాఖ వారి ఆదేశముల ప్రకారము ఇరువురు అర్చకస్వాములకు ఒక వేదపండితుల వారికి పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినము పురస్కరించుకొని ఒక్కొక్కరికి రూ. అర్చకులు శ్రీ వేదాంతం లక్ష్మీ నరసింహాచార్యులు , అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వేదపారాయణదారు, నరసింహ మూర్తి ఉన్నారు. ఉగాది పురస్కారములలో ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణవరప్రసాదు, ఉప ప్రధాన అర్చక స్వాములు చదలవాద జాలయ్య, పేటేటి ధనమహేశ్వరప్రసాదు, అర్చకస్వాములు, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జునరావు, బైరపనేని ధనలక్ష్మి, కొండ లత, దూపాటి శివశంకరరావు, వడ్లమూడి సుబ్బలక్ష్మి, ఉల్లం రాజేశ్వరి, బందారు మల్లీశ్వరి, పరికిపాటి వీరసుధాకరరావు, బానావత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి మరియు భక్తులు పాల్గొన్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ మరియు ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు.

## డాక్టర్ పి విజయ ఆధ్వర్యంలో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 19వ వార్షిక సదస్సు

గుంటూరు, మార్చి 19,ప్రభాతవార్త : ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ ఆధ్వర్యంలో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 19వ వార్షిక సదస్సు మార్చి 13 నుంచి 15 వరకు కొచ్చి లోని గ్రాండ్ హయత్ హోటల్లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా మరియు విదేశాల నుంచి ప్రముఖ న్యూరాలజిస్టులు, స్ట్రోక్ నిపుణులు, పరిశోధకులు మరియు ఆరోగ్య రంగ నిపుణులు పాల్గొన్నారు. ఈ సదస్సులో డాక్టర్ విజయ ప్రెసిడెన్షియల్ ఓరేషన్ ముఖ్య ఆకర్షణగా నిలిచింది. 1990లలో థ్రోంబోలైటిక్ చికిత్స అందుబాటులోకి రాకముందు పరిస్థితుల నుంచి ప్రారంభించి, 1995లో 3 గంటలలో క్లాట్ బస్టింగ్ థెరపీ ఆవిష్కరణ, 2005లో స్ట్రోక్ కేర్ అభివృద్ధి, 2015లో న్యూరో ఇమేజింగ్ మరియు మెకానికల్ థ్రోంబెక్టమీ పురోగతి వరకు జరిగిన పరిణామాలను ఆమె వివరించారు. ప్రస్తుతం ఎంపిక చేసిన రోగులకు 24 గంటల వరకు చికిత్స అవకాశాలు విస్తరించిన విషయాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. ఈ ప్రసంగం అత్యంత ప్రేరణాత్మకంగా నిలిచి, 400 మందికి పైగా జాతీయ అంతర్జాతీయ ప్రతినిధుల నుండి



నిలబడి అభినందనలు అందుకున్నారు. డాక్టర్ విజయ దేశంలో స్ట్రోక్ చికిత్సలో ముందంజలో ఉన్న ప్రముఖుల్లో ఒకరు. 1996లో ఏకీకృత ఆంధ్రప్రదేశ్లో మొదటి స్ట్రోక్ యూనిట్ను స్థాపించారు. ఆమెకు పురస్కారాలు, అలాగే లెజెండ్ ఇన్ న్యూరాలజీ మరియు స్ట్రోక్ అడ్వకేట్ " గుర్తింపులు లభించాయి. అదనంగా, భారతదేశంలో ఆరోగ్య రంగంలో ప్రభావవంతమైన టాప్ 30 మహిళల్లో ఒకరిగా కూడా గుర్తింపు పొందారు. ఐఎస్ఎ అధ్యక్షురాలిగా ఆమె పలు ముఖ్య కార్యక్రమాలను ప్రారంభించారు:బ్రెయిన్ స్ట్రోక్ - టైం టు యాక్ట్ " అనే థీమ్తో దేశవ్యాప్తంగా వైద్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా కార్యక్రమాలకు కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నేషనల్ హెల్త్ మిషన్తో కలిసి రాష్ట్రంలో స్ట్రోక్ చికిత్స వ్యవస్థను బలోపేతం చేయడానికి సహకరిస్తున్నారు అంతర్జాతీయ స్థాయిలో కూడా అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్, వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్, ఆసియా పసిఫిక్ స్ట్రోక్ ఆర్గనైజేషన్, ఒమన్ స్ట్రోక్ సొసైటీ వంటి సంస్థలతో కలిసి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించారు. ఐ ఎన్ ఎస్ సి 2026 సదస్సు ద్వారా స్ట్రోక్ నివారణ, చికిత్స మరియు పునరావాసంపై మరింత అవగాహన పెంపొందించడం, సమయానుకూల చికిత్స అందుబాటును విస్తరించడం, భారతదేశంలో స్ట్రోక్ భారాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడం జరిగింది.

## పరాభవ సంవత్సరంలో మిశ్రమ ఫలితాలు

**-పంటలు పుష్కలంగా పండుతాయి -ధరలు అందుబాటులో ఉంటాయి -ప్రముఖ వ్యాఖ్యాత నోరి కోదండరాము**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరాది పరాభవ నామ సంవత్సరం యొక్క ఉగాది ఆస్థానాన్ని స్థానిక శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవాలయ ప్రాంగణం లో నిర్వహించారు. పరాభవ సంవత్సరానికి సంబధించిన ఫలితాన్ని, రాశులు ఫలితాలను, ఆదాయ, వ్యయాల గురించి తెనాలికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత నోరి కోదండ రాము విపులీకరించారు. ఈ ఏడాది రాజు గురుడు కావడం వల్ల రాజులు, ప్రజలు న్యాయముగా పాలన సాగిస్తారన్నారు. రాజనీతి, సుభిక్ష, క్షేమారోగ్యములతో ప్రజలు కొంత వరకు సుఖంగా ఉంటారన్నారు. శనగలు, వేరుశనగకాయలు, పంచదార, బెల్లము, చెఱుకు, పాలు, పెరుగు, నెయ్యి తదితర వస్తువుల ధరలు అందుబాటులో ఉంటాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావము ఎక్కువగా ఉండవచ్చున్నారు. రాజు గురుడు యొక్క యోగముచే జనావళి క్రోధముతో, దుశ్చేష్టలతో సాగుతారన్నారు. కొన్ని రంగాల్లో స్త్రీలు అభివృద్ధి సాధిస్తారన్నారు. గోధుమలు, మినుములు, శనగలు, పెసలు, వేరుశనగ ధరలు పెంపుగా ఉంటాయన్నారు. మంత్రి అంగారకుడు కావడం వల్ల కలహములు, యుద్ధములు జరిగే అవకాశం ఉందన్నారు. సామాన్య ప్రజలకు అనుకూలమైన సహాయ సహకారాలు అందకపోవచ్చున్నారు. ప్రభుత్వ పరంగా ప్రాజెక్టులు, బ్రిడ్జీలు తదితర ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారన్నారు. వర్షాలు మధ్యస్థంగా ఉంటాయన్నారు. పంటలకు తెగుళ్ళు ఎక్కువ సంభవించే అవకాశం ఉందన్నారు. తద్వారా ధాన్యాదుల ధరలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సన్నని వస్త్రములు, వెండి, బంగారము ధరలు హెచ్చుగా ఉంటాయన్నారు. చిరు వ్యాపారులకు కొన్ని ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సమయోచిత నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కొన్ని సంఘటనలను నిర్మూలించేందుకు అవకాశం ఉందన్నారు. రియల్ ఎస్టేట్ ధరలు హెచ్చుగా ఉంటాయన్నారు. ఏది ఏమైనా ప్రజలందరూ ముందు, వెనుక ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆయా రాశులకు సంబందించిన ఆదాయ -వ్యవయాలను, పూజ్యత, అవమానాలను వివరించారు. అనంతరం భక్తులకు పంచాగములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుప్తా, సభ్యులు కత్తుల రవికిరణ్, కలపాల విజయలక్ష్మి, వాసంతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్యులో ఘనంగా ముగిసిన 5వ అంతర్జాతీయ గణిత సదస్సు

తాడేపల్లి,మార్చి 19,ప్రభాతవార్త : కెఎల్ యూనివర్సిటీలో మూడు రోజులపాటు జరిగిన 5వ అంతర్జాతీయ గణిత సదస్సు ఘనంగా ముగిసింది. దేశ విదేశాల నుండి గణిత పరిశోధకులు,విద్యార్థులు ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో సదస్సుకు పెద్దఎత్తున హాజరయ్యారు. ఓమన్ దేశానికి చెందిన సుల్తాన్ కాబూస్ యూనివర్సిటీ ఇసిఇ విభాగ ఆచార్యులు డాక్టర్ హాఫీజ్ మహ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంజాబ్ ఎన్ఐటి జలంధర్ లోని కంప్యూటింగ్ విభాగాచార్యులు డాక్టర్ శాంసన్ అనోష్బాబు మాట్లాడుతూ క్వాంటం మెకానిక్స్ సిద్ధాంతాలను ఉపయోగించి బయో మెడికల్ రంగంలో ఆవిష్కరణల యొక్క ఉన్నతిని క్వాంటం కంప్యూటింగ్ మరియు కృత్రిమ మేధస్సు ద్వారా క్యాన్సర్ వ్యాధుల నిర్ధారణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇస్రో మాజీ శాస్త్రవేత్త కెఎల్యు మెకానికల్ ఇంజనిరీంగ్ ఆచార్యులు డాక్టర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఐ వస్తువు తయారీ రంగంలో తీసుకురాబోతున్న పెనుమార్పుల వలన తయారీ వ్యయం,సమయం ఎంతగానో ఆదా అవుతుందన్నారు.





హైదరాబాదుకు చెందిన క్విన్ ఫోసిస్ వ్యవస్థాపక అధ్యక్షులు, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వి. మహేశ్వరరావు, కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ గణితి విభాగాధిపతి డాక్టర్ పి. సుందరానంద్ తదితరులు కృత్రిమ మేధస్సు గురించి వివరించారు. అనంతరం వీడ్కోలు సభను నిర్వహించి అతిధులును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విసి డాక్టర్ జి. పార్ధసారధి వర్మ, ప్రొ విసి డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్,. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ. జగదీష్, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం. కిషోర్బాబు ,ఎఫ్ఇడి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కృష్ణారెడ్డి, గణిత విభాగాధిపతి డాక్టర్ టి. శ్రీనివాసరావు, కన్వీనర్లు డాక్టర్ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎన్ కొండారెడ్డి, గణిత, వివిధ విభాగాల అచార్యులు, పరిశోధనా విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం,సహాయకులకు 50శాతం రాయితీ

తాడేపల్లి,మార్చి 19,ప్రభాతవార్త : దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం, దివ్యాంగ సహాయకులకు ప్రయాణ టిక్కెట్ పై 50శాతం రాయితీని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్. ఈ పదకం ద్వారా 12.5లక్షల దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుందని 5రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, బిజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్లు జగ్గారావు శ్రీనివాసరావు ఓబిసి జోనల్ ఇన్చార్జీ తుల్లిమిల్లి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిరాల యశోధకృష్ణ, యువమోర్చా మంగళగిరి కన్వీనర్ జంజనం కార్తిక్, దనుంజయ, పట్టణ ప్రధాన కార్యదర్శి మొండ వీరబాబు, ఓబిసి జిల్లా కార్యదర్శి పడమటి రాధాకృష్ణ వెంకటేశ్వరరావు, నందం అశోక్కుమార్బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో "సేవ్ రిషికుమార్" కోసం విరాళాల సేకరణ

తాడేపల్లి,మార్చి 19,ప్రభాతవార్త : నిర్మల ఫార్మసీ కళాశాల రోటరాక్ట్ విద్యార్థులు, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, కళాశాల యాజమాన్యం సహకారంతో "ఫైట్ ఫర్ కాజ్ -- సేవ్ రిషికుమార్" అనే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ రాజరాజేశ్వరీ పేటకు చెందిన 4సంవత్సరాల బాలుడు రిషికుమార్ ఎస్ఎంఏ టైప్-1 వ్యాధితో



బాధపడుతుండగా అతని చికిత్స కోసం విద్యార్థులు ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మొత్తం రూ.53,000లు సేకరించి, ఆ మొత్తాన్ని రిషికుమార్ తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్బాబు, డాక్టర్ టి. జోయల్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు బి. సంజన, బి. భార్గవి, సిహెచ్ నాగేశ్వరరావు, ఎం. రవి. కె. కీర్తి, ఎ. ప్రతిమ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. సిస్టర్ జె. నిర్మలజ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాములరెడ్డి, మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుతూ, ఒక చిన్నారి ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకు రావడం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

## అంగన్వాడీ స్కూల్కి రంగులేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**తాడేపల్లి, మార్చి 19,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఎస్ఈ-1 విభాగం మెల్లంపూడిలో చేపట్టిన ప్రత్యేక శిబిరంలో అంగన్వాడీ స్కూల్కి వాలంటీర్లు రంగులువేసి కొత్తరూపాన్ని



తీసుకురావడంతోపాటు పాఠశాల భవనం అందంగా తీర్చిదిద్దడంతో చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కె. ఆర్. ఎస్. ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్యకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల గోడలపై రంగురంగుల చిత్రాలు, అక్షరాలు, సంఖ్యలు, జంతువుల బొమ్మలను చిత్రీకరించడంతో చిన్నారుల్లో సృజనాత్మకతను, ఆసక్తి పెంచేలా సరదాగా నేర్చుకునేలా ఉన్నాయని, వారికి మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. మోహనరావు అభిప్రాయపడ్డారు. పాఠశాల పరిశుభ్రంగా ఉంటే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్రెడ్డి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వాలంటీర్లు చూపిన సేవాభావం ప్రశంసనీయమని యూనివర్సిటీ విసి డాక్టర్ జి. పార్ధసారధివర్మ, ప్రొ విసిలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖరరరావు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు అభినందించారు.

## భావన డిగ్రీ కళాశాలలో ఘనంగా 7వ వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త :** నరసరావుపేట లోని భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భావన వైబ్రేషన్స్ 2కె26 పేరుతో 2 రోజుల పాటు



వేడుకలు కోలాహలంగా సాగాయి. వేడుకల మొదటి రోజు పోస్టర్ విడుదల, ఫుడ్ ఫెస్ట్, ఫ్లాష్ మాబ్ వంటి కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. 2 వ రోజు నిర్వహించిన ప్రధాన వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు తమదైన శైలిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరించారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను, బహుళ జాతి కంపెనీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అతిథులు, కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థులకు విద్య, ఉద్యోగం, క్రీడా రంగాల్లో రాణించాలని వక్తలు ఆకాంక్షించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా సాంబశివరావు, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి. వేణుగోపాల్, భావన ఐఐటీనీట్ అకాడమీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న తండ్రి,కూతురు

**కారంపూడి, మార్చి 19 ప్రభాతవార్త:** తండ్రీకూతుళ్లు ఒకేసారి పురస్కారాలు అందుకున్న అరుదైన ఘటన ఉగాది రోజు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, కవి, రచయిత బి. మాన్సింగ్నాయక్కు సాహిత్యంలోను, తన కూతురైన బి. బాలనవీనబాయికి ఆర్ట్లో ఉగాది పురస్కారాలను అందుకున్నారు. నవీనబాయి అమెరికన్ ఇంటర్నేషనల్ స్కూల్లో 9వ తరగతి చదువుతోంది. గుంటూరులో జరిగిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ,





ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవంలో ఉగాఇ పురస్కారానికి సంస్థ ఛైర్మన్ రత్నం, కార్యదర్శి ఉషారాణి, ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని వారు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిరువురిని పలువురు సాహితీవేత్తలు, పాఠశాల సిబ్బంది, అభిమానులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాది, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సహ



స్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో ఉన్న అన్ని దేవాలయాల్లోని ఉత్సవ మూర్తులను ఒకే వేదికపైకి వేంచేపుచేసి భక్తుల సందర్శనార్థం కొలువుదీర్చారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈ అలంకరణలలో స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుప్తా, సభ్యులు కత్తుల రవికిరణ్, మేడికొండ సామ్రాజ్యం, ఆడేలా వాసంతి, రాంబాబు, అశోక్, కలపాల విజయలక్ష్మి, మాజీ ఛైర్మన్ చీమకుర్తి నాగభూషణరావు(అచ్చియ్య) తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్బాబు**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** అన్నీ సచివాలయాల పరిధిలోని సిబ్బంది పురపాలక సంఘానికి చెల్లించాలి ్సన ఇంటి పన్ను బకాయి వసూళ్ళను వేగవంతం చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్బాబు ఆదేశించారు. పాత పొన్నూరు 11వ వార్డు సచివాలయంలో సిబ్బందితో పన్ను వసూళ్ళపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ వాసుల నుంచి



ప్రస్తుతం చెల్లించాల్సింది, పాత బకాయిలను కూడా వసూలు చేయాలన్నారు. బకాయిదారులు కూడా సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆస్తి పన్ను బకాయిలపై ప్రభుత్వం 50శాతం వడ్డీ రాయితీ కల్పించిందన్న విషయాన్ని బకాయిదారులు గుర్తించాలన్నారు. పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## దాతల సహకారంతోనే దేవాలయాల అభివృద్ధి

**-కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** ప్రభుత్వంతోపాటు దాతల సహకారంతోనే



దేవాలయాల అభివృద్ధి జరుగుతుందని కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు దాత వంగల సీతారామ ప్రసన్న సాయి, దేవాలయం భాగస్వామ్యంతో మంచినీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు సాధ్యపడిందన్నారు. ఈ సందర్భంగా దాతకు అధికారులు ధర్మకర్తల మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గుప్తా, సభ్యులు కత్తుల రవికిరణ్, కలపాల విజయలక్ష్మి, వాసంతి, సామ్రాజ్యం తదితరులున్నారు.

## అర్చకస్వామికి ఉగాది పురస్కారం

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో అర్చకస్వామిగా విధులు నిర్వహిస్తున్న నారాయణ కేశవమూర్తికి పరాభవ సంవత్సర ఉగాది పురస్కారం దక్కింది. దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని అందజేసిన ఉగాది పురస్కారాలలో భాగంగా కేశవమూర్తికి ఉగాది పురస్కారం దక్కింది. కేశవమూర్తి దేవాలయం అభివృద్ధితోపాటుస్వామివారి కైంకర్యాలను సక్రమంగా నిర్వహించడం, భక్తుల మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించడంతో మంచి అర్చకస్వామిగా



పేరుగాంచారు. దీంతో ఉగాది పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ జయదేవ్, పార్లమెంట్ నియోజకవర్గ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మాజీ ఎంపిపి బొర్రు సీతమ్మ, విశ్రాంత విఆర్వో కోటంరాజు జయరామారావు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు కేశవమూర్తికి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**-వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేవిధంగా పార్టీ వివిధ విభాగాల్లో నియామకమైన నాయకులు



కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకురాలుగా ఎంపికైన పట్టణానికి చెందిన డాక్టర్ నల్లమోతు రూత్రాణి సజ్జలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతుల గురించి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న భావనను అడిగి తెలుసుకొన్నారు. జగన్మోహనరెడ్డి పార్టీని బలోపేతం చేసేందుకు, రానున్న రోజుల్లో వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుబంధ విభాగాల నాయకులు, సభ్యులను నియమించారన్నారు. వారందరూ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొనేవిధంగా చూడాల్సిన బాధ్యత సమన్వయకర్తలు, పరిశీలకులు తదితర నాయకులపై ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబును కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి ఐకమత్యంతో అందరూ కలిసి పనిచేద్దామని రూత్రాణితో చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డక్కుమళ్ళరవి తదితరులున్నారు.

## షేక్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ యాసిన్ ఆశయ సాధనతో ముందుకు సాగుతాం

**-రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** కుల, మతాలకు అతీతంగా సేవ చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతూ షేక్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ షేక్ యాసిన్ ఆశయ సాధనతో ముందుకు సాగుతామని రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని యాసిన్ ఇంటి వద్ద పేదలకు రంజాన్ తోఫాని అందజేస్తారు. ఈ సందర్భంగా సైఫుల్లా మాట్లాడుతూ తన తండ్రి పార్టీలకు అతీతంగా పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఆయన బాటలోనే తాను కూడా నడుస్తూ, యాసిన్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నానన్నారు. యాసిన్ అంజుమన్ కమిటి అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేసి ముస్లిం అభ్యున్నతికి ఈద్గాలు, ఖబరస్తాన్ల అభివృద్ధికి విశేషంగాకృషి చేశారన్నారు. రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, త్యాగం, దాతృత్వానికి నిదర్శనమన్నారు. సమజాంలో శాంతిని, ఆధ్యాత్మికతను పెంపొందించడం రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశమన్నారు. పవిత్రమైన ఈ



నెలలో తన తండ్రి యాసిన్ పేరున రంజాన్ తోఫాను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాబోయే రోజుల్లో పేదలకు వెన్నుదన్నుగా ఉండి యాసిన్ సూచించిన మార్గంలో పయనిస్తానని చెప్పారు. సుమారు వెయ్యిమందికి చీరలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పలువురు యాసిన్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో 670 మంది అర్చకులకు ఉగాది కానుక

## -ప్రతియేటా సొంత నిధులతో పట్టువస్త్రాలు,పంచాంగాలు

**మంగళగిరి, మార్చి 19, ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలో ఉన్న 670 మంది అర్చకులకు రాష్ట విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉగాది కానుకగా నూతన పట్టు వస్త్రాలు,పంచాంగ పుస్తకాలను అందజేశారు. మంత్రి నారా లోకేష్ తరఫున ముందుగా శ్రీలక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం దిగువ, ఎగువసన్నిధులు, ఉపాలయమైన శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలోని అర్చకులకు మంత్రి నారా లోకేష్ పంపించిన ఉగాది



కానుకలను టీడీపీ నేతలు బుధవారం అందజేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల్లో అర్చకులకు ఉగాది కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి నారా లోకేష్ కు దీవెనలు అందించారు. మంత్రి నారా లోకేష్ కు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతూ... ఆ భగవంతుడి ఆశీస్సులు లోకేష్ కు ఎల్లవేళలా అందాలని అర్చకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అధికారం వున్నా లేకున్నా పూజారులను గౌరవించాలన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ అర్చకులకు ప్రతి యేటా ఉగాది కానుక అందజేస్తున్నారని అన్నారు. మంగళగిరి పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలో వున్నటువంటి ఆలయాల్లోని పూజారులకు పట్టువస్త్రాలు, పంచాంగాలను మంత్రి నారా లోకేష్ సౌజన్యంతో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న ప్రజ్ఞ చక్రనాగ్

**గుంటూరు విద్య, మార్చి 19, ప్రభాతవార్త :** ప్రజ్ఞా విద్యాసంస్థల సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట సేవా పురస్కారం పాఠశాల కరస్పాండెంట్ మరియు కార్యదర్శి నాయుడు చక్రనాగ్ అందుకున్నారు.విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా చక్రనాగ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల విద్యారంగ చరిత్రలో పేద బడుగు వర్గాల విద్యార్థుల లో కొత్త ఆలోచనలు వెలికి తీస్తే వినూత్న ప్రయోగాలు చిన్నారులకు ప్రపంచ పటాన్ని పరిచయం చేయటం కోట్లలో అంకెలను నేర్పించడం రెండు చేతులతో మూడు భాషలు వ్రాయగలిగేలా శిక్షణ ఇవ్వడం వంటి ప్రయాణి ప్రయోగాలు చేశామన్నారు ఈ కృషి వల్ల పిల్లలు కేవలం చదువులనే కాకుండా ఆత్మవిశ్వాసం సృజనాత్మకత ధైర్యంగా ఉండే అలవాట్లు పెంపొందించు కుంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట విద్యా సేవ పురస్కారం అందుకోవటం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మ)జిల్లా అధ్యక్షుల ుగా పనిచేస్తున్న చక్ర నాగ్ ను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు



తులసి విష్ణు ప్రసాద్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాంచంద్రారెడ్డి, రాష్ట్ర, జిల్లా సంఘాల నాయకులు తదితరులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు

# సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి

## -ఏపి అర్చక సేవా సంఘం

**గుంటూరు కల్చరల్,మార్చి 19,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ వేణుగోపాల్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ




సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విస్మరించిన అర్చకుల సంక్షేమ పథకాలను దీర్ఘకాలిక సమస్యలు వెంటనే కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు.సమావేశంలో రాష్ట్ర ప్రధా కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ త్వరలో దేవాదాయ శాఖ కమీషనర్,ప్రిన్సిపాల్ సెక్రటరీలతో సంప్రదించి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అపరిశృత సమస్యలు తీసుకు వెడతామన్నారు.అర్చకులు వంశపారంపర్య హక్కులు అమలు,.సంక్షేమ పథకాలు అమలు,సర్వీస్ ఈనాం భూములున్న అర్చకులకు రెవెన్యూ రికార్డ్స్ లో పేర్లు నమోదు,వేతన అర్చకులకు 65ఏ అమలు ద్వారా ట్రెజరి జీతాలు చెల్లించే లాగున కూటమి ప్రభుత్వం సహకరించాలని గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు.సమావేశంలో శ్రీపరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు.సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆమంచి రవికుమార్,గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు,పరాశరం జగన్మోహన్,దీవి శేషుబాబు,నందివెలుగు శేషగిరిరావు,యనమదల ఆంజనేయులు,పెద్దింటి ఫణి రాజేంద్రకుమార్,బృందావనం గోపిచంద్,వడ్డమాను రమణాచార్య,మేడూరి శ్రీనివాసమూర్తి,ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో మక్కా మసీదులో ఇఫ్తార్ వేడుకలు

**మంగళగిరి, మార్చి 19, ప్రభాతవార్త:** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని రైలుపేట ప్రాంతం మక్కా మసీదులో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు..ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి



నారా లోకేష్ పంపిన రంజాన్ తోఫాలను జవ్వాది కిరణ్ చంద్ ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినం ఐక్యత, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు..ప్రతి సంవత్సరం ఇదే విధంగా మంత్రి నారా లోకేష్ రంజాన్ తోఫాలు అందజేస్తూ వస్తున్నారని, ఈ సంప్రదాయం కొనసాగుతుండటంపై ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, జవ్వాది ఆంజనేయులు,జాలాది సందీప్, మినిగుల వెంకటేష్, షేక్ జానీ, అబ్దుల్, రహంతుల్లా, బాజీ, గౌస్, పెద్ద బాజీ,బుజ్జి, నియాజ్, అల్లభక్షు, నయాం, ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.

# నవులూరు ఉడా కాలనీలో ముస్లిం పేద మహిళలకు చీరల పంపిణీ

**మంగళగిరి, మార్చి 19, ప్రభాతవార్త :** మంగళగిరి నవులూరు గ్రామ పరిధిలోని ఉడా కాలనీలో గురువారం సాయంత్రం పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగినది. రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో వందమంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలీం మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు చిన్నపిల్లలు నెలరోజులపాటు ఆ దేవుని ప్రార్థిస్తూ



కఠినమైన ఉపవాసాలను ఈ మాసంలో చేపడతారన్నారు. పేద గొప్ప అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలన్నదే పవిత్ర ఖురాన్ యొక్క ఉద్దేశం అన్నారు. దేవుడు సృష్టించిన పవిత్ర ఖురాన్ అనుగుణంగా జీవన విధానం కొనసాగిస్తే స్వర్గ ప్రాప్తి లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు మించిన దైవం లేదని పేద గొప్ప అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడటమే ఆ దేవుని యొక్క ఉద్దేశమని అన్నారు. దేవుడు సృష్టించిన ప్రతి మానవుడు రుణగ్రస్తుడై సమాజసేవ తో పాటు మన సంపాదనలో కొంత భాగం నిరుపేదలకు సహాయం చేయటం ఫీత్ర ఇవ్వటం ద్వారా స్వర్గ ప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామనాథం పూర్ణచంద్రరావు, గుజ్జర్లపూడి జాన్ బాబు ,రెమిని శెట్టి హనుమంతరావు ,ధర్మానపు సామెల్, మహిళా నాయకురాలు షేక్ మున్ని ,కుర్మాల రాధిక ,షేక్ సుభాన్ బి, గండికోట వెంకయ్య, ఆర్ల వెంకటస్వామి, కృష్ణారావు, సయ్యద్ సిలార్ బి ,నెమలి కంటి ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు

# బొమ్ము ఉమామహేశ్వరరెడ్డికి మద్రాస్ యూనివర్సిటీ ఉగాది పురస్కారం అందజేత

**గుంటూరు కల్చరల్,మార్చి 19,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షులు,గుంటూరు జిల్లా రచయితల సంఘం




ఉపాధ్యక్షులు,కవి,రచయిత బొమ్ము ఉమామహేశ్వరరెడ్డికి యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ నిర్వహించిన కార్యక్రమలో తెలుగు భాషా సాహిత్య సేవలకు ఉగాది పురస్కారం,తెలుగు శాఖాధిపతి విస్తాలి శంకరరావు,యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా వీరిని వశిష్ట సోమేపల్లి,ఎస్.ఎం.సుభాని,నానా,బుర్రి కుమార్ రాజు,బండికల్లు జమదగ్ని,సయ్యద్ జానీ భాషా,తదితరులు అభినందనలు తెలిపారు.

# అన్నదానంకు రూ.30 వేలు విరాళం

**పెదనందిపాడు, మార్చి 19, (ప్రభాతవార్త)** ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం పెదనందిపాడు మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదనందిపాడు సాయి మందిర్



వారు సాయి అన్నపూర్ణాలయంలో ప్రతి గురువారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదానంకు గురువారం దాతలు అరుణ్ దీప్ నాగరాజు. అర్జిత్ కుమారులు అన్నదానం కు తమ వంతు సహకారంగా 30 వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా సాయి మందిర్ నిర్వాహకులు అరవపల్లి రామసుబ్బారావు తడవర్తి సురేష్ బాబులు. దాతల పేరు మీద సాయి మందిర్ అర్చకులు ఉత్తమ్ కుమార్ పాండే చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు కంచి బోట్ల శ్రీనివాస మూర్తి పంచాంగ శ్రవణం భక్తులను ఆకట్టుకున్నది. అనంతరం వేద పండితులను సాయి మందిర్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అరవపల్లి రామ సుబ్బా రావు. తడవర్తి సురేష్ బాబు. దాసరి శివ. దాసరి కృష్ణ. నాగేశ్వరస్వామి. వెంకట్రావు. నాగమణి. భువనేశ్వరి. నాగేశ్వరరావు. లీలమ్మ పాల్గొన్నారు.

# మాచర్లలో 144 సెక్షన్

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** మాచర్లలో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్‌పై విడుదలై మాచర్లకు రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి వచ్చే నెల 18వ తేదీ వరకు మాచర్లలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదనీ, ర్యాలీలు, రాస్తారోకోలు, ఆందోళనలు పూర్తిగా నిషేధించారు. చట్టం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తూ శాంతిభద్రతలు కాపాడేందుకు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగుదనాన్ని అడుగడుగునా ప్రతిబింబించే పండుగ ఉగాది

**గుంటూరు కల్చరల్,మార్చి 19,ప్రభాతవార్త :** తెలుగుదనాన్ని అడుగడుగునా ప్రతిబింబించే సాంప్రదాయాల వేడుక ఉగాది పండుగని కొత్త ఆశలతో కొంగ్రొత్త ఆశయాలతో షడ్రుచుల సమ్మేళనాలతో మార్పును స్వాగతిస్తూ వచ్చి ఉగాదిని స్వాగతిద్దామని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకలను ప్రారంభిస్తూ అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెనుగొండ




లక్ష్మీనారాయణ అన్నారు. వేడుకలల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పరాభవనామ సంత్సర మనగానే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదని,ఎమవుతుందోనని కలవర పడాల్సిన అవసరం లేదని కష్టసుఖాలను సమానంగా భావించాలన్నది ఈ ఉగాది సందేశమన్నారు.సభలో పాడనా తెలుగుపాట అంశంపై పలువురు గాయనీ గాయకులు మంచిపాటలను ఆలాపించారు. నవ్వునవ్వించు అంటూ హాస్యప్రియులు ఆలరించారు. కార్యక్రమంలో గిరిభూషణ్‌రావ్,కె.వి.నారాయణరావు, పరమేశ్వరీ, శివాజీ, ఘనశ్యామ్ లు పాల్గొని అలరించారు.

# జీవన్‌బాబుకు పీహెచ్‌డి ప్రధానం

**కొల్లూరు, మార్చి 19 (ప్రభాతవార్త) :** ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నుంచ మద్దాల జీవన్‌బాబు పిహెచ్‌డి పట్టా సాధించారు. కొల్లూరు మండలంలోని చిలుమూరుకు చెందిన మద్దాల జీవన్‌బాబు నంబూరు యూనివర్శిటీలో అధ్యాపకుడిగా



పని చేస్తున్నారు. వృద్దులకు సంబంధించి హైబ్రిడ్ అటెన్షన్ డిస్క్రిమినేటర్‌తో కన్విఎల్‌ఎస్‌టి ఎం ఆర్కిటెక్చర్లను ఉపయోగించి విజన్ బేస్డ్ ఎల్డర్ హ్యూమన్ యాక్టివిటీ రికగ్నేషన్ అనే అంశంపై ఆయనపై హెచ్‌డి పూర్తి చేశారు. చిలుమూరు ఎంపీటీసీ సభ్యులు అమెరెశెట్టి శ్రీధర్, పలువురు గ్రామస్తులు అభినందించారు.

# యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, మార్చి 19, ప్రభాతవార్త : యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా భారీ ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం యువతకు రాష్ట్రంలోనే బంగారు భవిష్యత్తు



అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించింది ప్రకటించిందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, పట్టుదలతో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తూ ప్రజల్లో విశ్వాసం పొందుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన కేవలం 20 నెలల్లో జాబ్ క్యాలెండర్కు ముందే 6,28,347 ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పించినట్లు వివరించారు. వీటితోపాటు రూ.23లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలియజేశారు. 10,060 పోస్టులతో ప్రారంభమైన ఈ నియామక ప్రక్రియ ద్వారా గ్రూప్1, గ్రూప్2, పోలీస్, ఉన్నత విద్య, పాఠశాల విద్య, ఏఈఈ తదితర విభాగాల్లో భారీ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. యువతకు ఉపాధి కల్పించడంలో లోకేష్ కృషి ఎంతో ఆదర్శప్రాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607, ఎంఎస్ఎంఈ రంగంలో 2,48,906, జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల్లో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్‌లో 64,035, ఐటి ఎలక్ట్రానిక్స్‌లో 13,866, పర్యాటక రంగంలో 5,028 ఉద్యోగాలు సృష్టించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు.

పేదరికం లేని సమ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం తలపెట్టిన పి ఫోర్ తో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకొని పురోగతి సాధించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 విజయవంతంగా ముందుకు సాగాలని కోరారు. గత ప్రభుత్వం యువత భవిష్యత్తును అన్నివిధాల నాశనం చేసిందని, 2019 ఎన్నికల ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రత్యేక జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు మరియు పెట్టుబడులు తీసుకురాకపోగా, కమిషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును అంధకారం చేసిందన్నారు. జగన్ పాలనలో యువత ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని,

వైసిపి హయాంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాలుగా అండగా నిలిస్తే, జగన్మోహన్ రెడ్డి మాత్రం తన అవినీతి,అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్తుని ప్రశ్నార్థకం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోకేష్ కృషితో యువతకు ఉపాధి, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజలకు సంక్షేమం ఈ మూడు రంగాల్లో కూటమి ప్రభుత్వం అపూర్వ విజయాలు సాధిస్తుందని వెల్లడించారు. కేవలం 22 నెలల్లో సూపర్ సిక్స్ హామీలలో 95 శాతం అమలుచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకత్వం కేవలం సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందన్నారు.

ఇప్పటి నుంచి ఇదే వేగంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రతి కుటుంబానికి మేలు చేసేలా కృషి చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పాలన కొనసాగిస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగువారి విశిష్టతను తెలిపేదే ఉగాది పండుగ : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి టౌన్, మార్చి19,(ప్రభాతవార్త):** తెలుగు వారి ప్రతిష్టతను తెలిపేదే ఉగాది పండుగ అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడున్నా ఉగాదిని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమని ఆయన పేర్కొన్నారు.. తెనాలికి చెందిన బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర



ఉగాది సంబరాలు గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. తెనాలి కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉగాది వేడుకలు కొలహలంగా జరిగాయి. ముందుగా చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించగా ప్రజలందరూ ఎంతో ఆసక్తిగా తిలకించారు. అనంతరం శ్రీ ములుకుట్ల బ్రహ్మానంద శాస్రీచే ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షులు చందూ సుబ్బారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కాగా విశిష్ట అతిథులుగా అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు, డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, తుమ్మల కిషోర్ బాబు, గాజుల విజయ సారథి ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెనాలి డిఎస్పి జనార్ధనరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తోట రాఘవరావు, డబల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ పోతూరి లలిత కుమారి పేరుమీద తెనాలి డబుల్ హార్స్ చైర్మన్ మునగాల మోహన్ ప్రసాద్, డాక్టర్ కొమ్మినేని జగదీశ్వరి, యర్రు బాపారావు, చల్లగాలి శ్రీదేవి, అంబటి మురళీకృష్ణ, పాకనాటి రమాదేవి, జాస్తి వినోద లక్ష్మి, రంగిశెట్టి రమేష్, రంగం రాజేష్, యర్రు స్వాతి, బట్టు లక్ష్మీ జ్యోతి, గేరా జయ ప్రకాష్ తదితరులకు ఉగాది పురస్కారాలను అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇతర ప్రముఖులు మాట్లాడుతూ ఉగాది వేడుకలను తెనాలిలో ఘనంగా నిర్వహించడం, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రధానం చేయడం పట్ల బుల్లి ముంత ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందు సుబ్బారావును అభినందించారు. కార్యక్రమాన్ని ఫౌండేషన్ అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాస్టారు, నిర్వహణ కమిటీ సభ్యుడు చింతల శ్రీనివాసరావు, మొవ్వా సత్యనారాయణ, వేజండ్ల సత్య, దీపాల తారక్ సాయినాథ్, చందు సూర్య, కనపర్తి బెనహర్, చెరుకూరి రమేష్ బాబు, బెల్లంకొండ వెంకట్, కొండముది రమేష్, తన్నీరు కళ్యాణ్ కుమార్ పర్యవేక్షించారు.

# రాష్ట్రప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న కాటూరి రవిచంద్ర

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి19,(ప్రభాతవార్త):** తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే కళారత్న (హంస) పురస్కారాలు మరియు ఉగాది పురస్కారాలు గురువారం వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మొత్తం 40 మందికి కళారత్న,హంస పురస్కారాలు,124 మందికి ఉగాది పురస్కారాలు అందజేయబడ్డాయి. శిల్ప విభాగంలో తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ శిల్పకారుడు కాటూరి రవిచంద్ర ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆయనకు తెలుగు తల్లి ప్రతిమ, దుస్సాలువ, సర్టిఫికెట్‌తో పాటు రూ.10,000 నగదు బహుమతి ప్రదానం చేశారు. విజయవాడలోని



తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో ఈ పురస్కారం ప్రదానం చేశారు.తరతరాలుగా శిల్పకళను వారసత్వంగా కొనసాగిస్తున్న కాటూరి కుటుంబానికి చెందిన రవిచంద్ర ఆరవ తరానికి చెందిన శిల్పి. శిల్పకళలో బీఎఫ్ఏ , ఎంఎఫ్ఏ పట్టాలను సంపాదించిన ఆయన, స్వగ్రామం తెనాలిలో శిల్పకళను వృత్తిగా కొనసాగిస్తూ దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఐరన్ స్క్రాప్ వంటి పదార్థాలతో రూపొందించిన శిల్పాలు ప్రముఖ ఆర్ట్ గ్యాలరీల్లో ప్రదర్శించబడ్డాయి. గత సంవత్సరం రవిచంద్ర తండ్రి కాటూరి వెంకటేశ్వరరావు కళారత్న పురస్కారం అందుకోవడం విశేషం.

# వైకుంఠపురంలో అన్నమాచార్యుల సంకీర్తనా గానం

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి19,(ప్రభాతవార్త):** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా, గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, వైకుంటపురం, శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్యుల సంకీర్తన బృందం తెనాలి



వారిచే అన్నమయ్య సంకీర్తన గానం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి కొండపి వసుంధర, మాదల సత్యకుమారి, మారా లలిత కుమారి, మాజేటి వాసవి, మన్నవ ప్రణతి,తల్లం సావిత్రి, లక్కరాజు కనకదుర్గ, ఇంకా 35 మంది సభ్యులు సంకీర్తన గానంలో పాల్గొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ అనుపమ పర్యవేక్షించారు.

# తెనాలివైకుంఠపురం దేవస్థాన అర్చకులకు ఉగాది పురస్కారాలు

**తెనాలి మున్సిపాలిటీ మార్చి19(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రధాన అర్చకులు ఉగాది పురస్కారాలకు ఎంపికయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా వార్షికంగా నిర్వహించే ఉగాది పురస్కారాలకు తెనాలి వైకుంఠపురం దేవస్థానం ముఖ్య అర్చకులుగా పనిచేస్తున్న,వైఖానస ఆగమ పండిట్ వివిఎల్ఎన్డి భట్టాచార్యులు,వైఖాన సాగమ పండితులు శ్రీమాన్ అలహరి రవికుమార్, ఉప ప్రధాన అర్చకులు రత్నాకరం సత్యనారాయణ గౌతమ్, అర్చకులు



బృందావనం శ్రావణ్ కుమార్ లు, ఎంపికయ్యారు.గురువారం ఉగాది వేడుకల్లో భాగంగా గుంటూరు పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మాధవి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పురస్కారాన్ని అందుకున్న అర్చకులను వైకుంటపురం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, సహార్చకులు సిబ్బంది శ్రీ వైఖానస సేవా సంఘం కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు

# తెనాలి మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారాన్ని జయప్రదం చేయండి.

## -కార్యకర్తలకు ఎమ్మెల్సీ ఆలపాటి సూచన

**తెనాలి టౌన్, మార్చి19,(ప్రభాతవార్త):** మార్చి 21వ తేదీ శనివారం సాయంత్రం జరుగు తెనాలి మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రతి గ్రామ,వార్డు నుండి అందరూ పాల్గొనాలని శాసన



మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ 21వ తేదీ కూటమి నాయకులందరూ కలిసి ర్యాలీగా మార్కెట్ యార్డు ప్రాంతానికి చేరుకోవాలని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి,గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,రాష్ట్ర మంత్రి వర్యులు,తెనాలి ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్,నాదెండ్ల మనోహర్,పిల్లి మాణిక్యారావు,గాదె వెంకటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర,మహమ్మద్ ఖుద్దూస్,కావూరి చంద్రమోహన్,కరణం వెంకటేశ్వరరావు, జొన్నదుల మహేష్,రావి చిన్ని, కేసన కోటేశ్వరరావు, సూర్యదేవర వెంకటరావు,తాడిబోయిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం

**తెనాలి టౌన్, మార్చి19,(ప్రభాతవార్త):** బ్రాహ్మణ పరిషత్ తెనాలి వారి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. గురువారం సాయంత్రం, స్థానిక తెనాలి రామకృష్ణ కళాక్షేత్రంలో ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త పాలపర్తి శ్రీకాంత్ శర్మ చే పంచాంగ శ్రవణంను,



తెనాలి బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణం నుండి పలువురు పాల్గొని పంచాంగ శ్రవణాన్ని విని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన, అనంతరం భక్తి గీత ఆలాపన, వేద ఆశీర్వచనం తో ప్రారంభం అయి అనంతరం పంచాంగ శ్రవణం చేయడం జరిగినది.

